# 6

# ముగింపు

ప్రతీకలవర్గీకరణ:- ప్రతీక వర్గీకరణలో వస్తుప్రతీకలలోని ప్రకృతి, జంతు, పారిణామిక ప్రయోగాత్మక ప్రతీకలుగా వర్గీకరించబడం సూక్ష్మవిభజన కొరకే. సిద్ధాంత గ్రంథంలో ఒకసారి వస్తుగత ప్రతీక ఒకసారి వస్తుప్రతీక అనడంలో వాక్యంలో శిల్పం ఒరవడి కోసం వ్రాయడం జరిగింది. వస్తుప్రతీకలలోకి నామవాచకాలు, నదులు, కొండలు, చెట్లు చారిత్రక నామాలు వస్తే చేరుతాయి. జంతు ప్రతీకల విభాగంలో సింహం-మిణుగురు రెండూ జంతు ప్రతీకలుగా చెప్పడం సౌలభ్యం కోసం.

భావాత్మక ప్రతీకలలో వైదిక, పురాణ సాంప్రదాయ వైజ్ఞానిక శాస్త్రీయ ప్రతీకలను భాగంగా చెప్పడం సూక్ష్మవిభజన కొరకే. వైదికం, పురాణం తేడా సాంప్రదాయం లేదుంటుందా? ఇది ప్రశ్నకి అక్షింతలు, గంధం, నోము లాంటి ప్రతీకల విభజన సాంప్రదాయంలో చేరిస్తే అధికంగా ఆమోద యోగ్యమవుతుందనీ. పురాణ ఇతిహాసాల నుంచే సాంప్రదాయాలు ఏర్పడతాయి.

గాలి ఆనిష్టుడు ప్రకృతి ప్రతీక. కవి ప్రయోగించిన సందర్భాన్ని బట్టి వైయక్తిక ప్రతీక కావచ్చు. ఈ విధంగా ప్రతీక విభజన చేస్తూ సాధ్యమైనంత వరకూ తను ప్రయోగించిన ప్రతీకలు వర్గీకరిస్తూ వివరించడం జరిగింది.

చిరకాలం నుంచి వస్తున్న ప్రతీక సాహిత్యంలో క్రమేణా ప్రాచుర్యాన్ని పొందుతూ ఆంగ్ల భాషాప్రభావంతో మరింత వ్యాప్తి చెంది కవులని, పఠితలని ఆకర్షిస్తోంది. అభ్యుదయకవులు

ప్రయోగించే ప్రతీకలు ప్రతీకాదర్శనంలా సృష్టించుకొన్నట్లు కాకుండా కాలతాళీయంగా ప్రయోగించినా అత్యంత శక్తివంతంగా భావాన్ని ఆవిష్కరించారు.

యుగకర్త శ్రీశ్రీ " అల్పాక్షరాలలో అనల్పార్థ రచన" అని చెప్పినట్లు అధికసంఖ్యాకులకు అర్థమయ్యేలా పురాణ ప్రతీకలు ప్రయోగించారు. అభ్యుదయ కవిత్వంలో పురాణ ప్రతీక నవ్యత వైపు నడుస్తూ సాంప్రదాయాన్ని వెంటపెట్టుకున్నట్లుగా అనిపిస్తుంది.

శివుడు సృష్టి స్థితి లయకారుడైన విశ్వానికి ప్రతీక. సమాజం సవ్యంగా ఉంటే అవతారాల ప్రసక్తి లేదు. శివుడు ఇంతకు ముందు పురాణ గాథల్లో అవతరించలేదు. పెట్టుబడి దారీ నాయక వర్గాలను అభ్యుదయకవిత్వంలో సమాజం అస్తవ్యస్తమవుతూ ఉంటే విలయం తీసుకు రావడానికి శివుడనై అవతరిస్తానంటాడు అభ్యుదయ కవి. అనంతమైన సముద్రం ప్రజాచైతన్యానికి ప్రతీకగా అభ్యుదయ కవులు ప్రయోగించారు.

విప్లవ కవిత్వంలో ప్రతీక ప్రజలకు దగ్గరగా సుబోధకమయ్యేలా అనుభవం నుంచి వచ్చింది. అభ్యుదయ కవిత్వంలో భాగమైన తెలంగాణా పోరాట కవులు ప్రతీకను సరళంగా మాటగా పఠిత అందుకునేలా ప్రయోగించారు. అభ్యుదయ కవిత్వంలో సాహిత్యం ప్రజలకే, సమాజానికే అనుకున్నపుడు అరుదులా వైజ్ఞానిక ప్రతీకలు నారాయణ బాబులా "లవణ సముద్రపులోతులు తవ్వితీసే" తాత్త్విక ప్రతీకలు అవసరమూ అనిపిస్తుంది. కళలో ప్రయోగాలు సహజమే.

మార్క్సిస్టు సిద్ధాంతాల ప్రభావం 17 కావ్యాలలో గమనిస్తే మార్క్స్ ఒక చోట అన్నమాటలు గుర్తుకొస్తాయి. విప్లవం వచ్చినా ఒక్కసారి ప్రపంచం మారిపోదు. ఫ్యూడల్ బూర్జువా వ్యవస్థల అవశేషాలు మళ్ళీ తలెత్తి దాడికి చూస్తూ ఉంటాయి. సమూలంగా వాటిని పెకల్చడానికి ప్రగతి పథం కోరే ప్రజ అప్రమత్తంగా ఉండాలి. అలాంటి అప్రమత్తం అభ్యుదయ కవుల్లో ఉండదనిపిస్తుంది. అంతవరకూ ఉన్న భావకవిత్వపు బంధాలనుంచి బయటికి వచ్చి సమాజాన్ని గురించి ఆలోచించడం మొదలయింది. మార్క్స్ సిద్ధాంతం అనుసరింపు చేసుకున్నారు. అయితే మార్క్సిస్టు సిద్ధాంతపు కాలబద్ధంగా కొలిస్తే చాలా కావ్యాలు ఆ పరిధిలోకి రావు. శ్రీ రమణారెడ్డి గారన్నట్లు ఏ రచయితైనా సిద్ధాంతాలు వల్లెవేసుకుంటూ, వాస్తవికత అవశ్యకంగా ప్రభావితం చేయాలి. స్పందించాలి. వృత్తాంతాల సమగ్రాలా ఉద్ధృతంగా.

అభ్యుదయకవిత్వంలో భావసంచలనం ఉంది. మార్క్సిస్టు దృక్పథం వైపే కవుల చైతన్యం ఉంది. వారి ముందడుగు ఉంది. అభ్యుదయకవిత్వంలో మార్క్సిస్టు దృక్పథం ఎంతవరకు ఉంది? అనే ప్రశ్నకు నిబద్ధత! నిమగ్నత!! కొలతలయితే ఆ అభ్యుదయకవిత్వానికి వ్యాకరణాల సంకెళ్ళలాంటివి.

'తెనుగుకవిత పొడిచింది సురభాడగా సూర్యోదయం అయింది శ్రీశ్రీతో' అంటారు కుందుర్తి. ఈ సూర్యుడి వెలుగు అభ్యుదయకవులని తప్పకుండా ప్రభావితం చేసింది. ఈనాటికీ కవిత్వంలో

ఆ సూర్యుడి వేడి, వాడి ఇంటా బయటా గుర్తించవచ్చు.

అభ్యుదయ కవులు స్త్రీల నిత్య జీవిత సమస్యలని స్వీకరించినా తెలంగాణా పోరాట కవులు స్త్రీలను పురుషులతో పాటు సమానంగా ఉద్యమంలో భాగస్వాములని చేయడం గమనిస్తాం.

---